క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: టీఎస్‌ఎస్‌పీడీసీఎల్–11 కేవీ ఆజామాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏడీఈ విజయభాస్కర్ తెలిపారు. ప్లే గ్రౌండ్ ఫీడర్ పరిధిలో బుర్జుగల్లి, కుమ్మరివాడ, ఎరకలబస్తీ, గాంధీబొమ్మ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు, బాపూనగర్ ఫీడర్ పరిధిలో ఒవైసీనగర్, బాపూనగర్, నెక్లెస్ హోటల్, అశోక్‌నగర్, చెన్నారెడ్డినగర్ ఫీడర్ పరిధిలో న్యూపటేల్ నగర్, అహ్మద్‌నగర్, సమోసా కార్కానా, పటేల్ నగర్, కల్లు కంపౌండ్, పోచమ్మ దేవాలయం తదితర ప్రాంతాల్లో 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

నియామకం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ లెక్చరర్స్ ఫోరం (టీఎల్‌ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి వేణు నియమితులయ్యారు. ఈ మేరకు టీఎల్‌ఎఫ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం వేణు మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఆర్టీసీ చైర్మన్, ఎండీలకు సత్కారం

కాచిగూడ: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినందుకు గ్రేటర్ హైదరాబాద్ జోన్ అకౌంట్స్ వింగ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్‌భవన్‌లో ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎండీ సజ్జనార్‌లను ఘనంగా సత్కరించారు. మంగళవారం వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా అభినందించారు. బర్కత్‌పుర డిపో సూపరింటెండెంట్ ఫైనాన్స్ బి.యాదగిరి, శ్రీనివాస్‌రావు, మంగళగౌరి, తిరుమల, చారి, మదీన, స్పందన తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తిగా సేవా కార్యక్రమాలు

నల్లకుంట: గాడ్గేబాబా, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌లను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని గాడ్గేబాబా దళిత సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ స్వామి అల్వాల్ పిలుపునిచ్చారు. మంగళవారం నల్లకుంట సంజీవయ్యనగర్‌లోని అంబేడ్కర్ శతాబ్ధిభవన్‌లో స్వాతంత్ర్య సమరయోధులు, దేశభక్తుల యాదిలో సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ స్వామి అల్వాల్ మాట్లాడారు. అనంతరం రజక రిజర్వేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహులు మాట్లాడుతూ.. 77 ఏళ్ల స్వాతంత్ర్యంలో రజకుల జీవ ప్రమాణాలు మెరుగుపడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ సంఘాల ప్రతినిధులు రాచకొండ వెంకటేష్, విజయ్‌కుమార్, లక్ష్మయ్య, సాంబశివరాజు, వెంకటయ్య, నిర్మల, రమేష్, వెంకటేష్, కృష్ణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం


రమ్య (ఫైల్)

కాచిగూడ: ఇంటి నుంచి బయటకు వెళ్లిన మైనర్ బాలిక అదృశ్యమైన ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఎస్.రామలక్ష్మణరాజు తెలిపిన వివరాల ప్రకారం.. తిలక్‌నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న సోమయ్య రెండో కుమార్తె రమ్య (15) ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. గత కొంత కాలంగా బాలిక మానసిక పరిస్థితి సరిగ్గా లేకపోవడంతో 10 రోజులుగా స్కూల్‌కు వెళ్లడం లేదు. ఇంట్లో తల్లిదండ్రులు బయటకు వెళ్లిన సమయంలో సోమవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు, బంధుమిత్రులు వివిధ ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో మంగళవారం బాలిక తండ్రి కాచిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యం

చిక్కడపల్లి: ఓ యువతి అదృశ్యమైన ఘటన చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రీసాల అంబేడ్కర్ కాలనీకి చెందిన శీలం లత, శ్రీనివాస్ దంపతుల కుమార్తె భార్గవి(18) కుటుంబం కలిసి ఉంటోంది. సోమవారం ఉదయం తల్లి పనికి వెళ్లగానే కుమార్తె ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ప్రస్తుతం ఆమె మానసిక పరిస్థితి బాగోలేదని తల్లి పోలీసుల ఫిర్యాదులో పేర్కొంది. వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వివరాలకు 8712660163, 8712660162.

గృహిణి అదృశ్యం


రఫియున్నీషా

చిలకలగూడ: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ గృహిణి అదృశ్యమైన ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ ఆంజనేయులు వివరాల ప్రకారం.. పద్మారావునగర్ బాలరామ్ కాంపౌండ్ ప్రాంతానికి చెందిన ఎంఏ రసూల్‌ఖాన్, రఫియున్నీషా (29) భార్యాభర్తలు. వీరికి నలుగురు సంతానం. ఈనెల 13న దంపతుల మధ్య గొడవ జరగగా అదే రోజు రాత్రి 10.30 గంటలకు బయటకు వెళ్లిన రఫియున్నీషా ఎంతకీ ఇంటికి రాకపోవడంతో రసూల్‌ఖాన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.


చెన్నారెడ్డినగర్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ నేతలు


కాచిగూడలో భజరంగ్ సేన ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ


కాచిగూడ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్


క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ముఠాగోపాల్

మువ్వన్నెల రెపరెపలు

ముషీరాబాద్/అంబర్‌పేట్ జోన్ పరిధిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, బస్తీ, కాలనీ అసోసియేషన్లు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, పాఠశాలు, కాలేజీల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, డివిజన్ కార్పొరేటర్లు, వివిధ పార్టీల నేతలు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. – అంబర్‌పేట/ ముషీరాబాద్ జోన్ బృందం


అడిక్‌మెట్ డివిజన్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్


అడిక్‌మెట్‌లో ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు తదితరులు


స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు


తురభ్‌నగర్‌లో జై గణేష్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


పటేల్‌నగర్ చౌరస్తాలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ విజయ్‌కుమార్


జెండా ఆవిష్కరణలో ఇన్‌స్పెక్టర్ జహంగీర్‌యాదవ్, సిబ్బంది


ముషీరాబాద్ మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి తదితరులు


పార్శిగుట్టలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్‌ముదిరాజ్


దోమలగూడ ఆమ్‌ఆద్మీ పార్టీ కార్యాలయం వద్ద..


శ్రీ విద్యాస్కూల్‌లో..


హరినగర్ చౌరస్తాలో కార్పొరేటర్ కె.రవిచారి


బీజేపీ కార్యాలయంలో కె.గీతామూర్తి


మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్ తదితరులు


జ్యోతిప్రజ్వలన చేస్తున్న దృశ్యం


నగర కేంద్ర గ్రంథాలయంలో..


అరుంధతినగర్‌లో టీజేఎస్ ముషీరాబాద్ ఇన్‌చార్జి ఎం.నర్సయ్యగౌడ్ తదితరులు


రాంనగర్ డివిజన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నగేష్‌ముదిరాజ్


అంబేద్కర్ విద్యా సంస్థల చైర్మన్ జి.వివేక్‌వెంకటస్వామి


ఇందిరాపార్క్ వద్ద ..


ఛే నంబరు చౌరస్తాలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి


బాగ్‌అంబర్‌పేటలో కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి


గోల్నాకలో కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్


అంబర్‌పేట పోలీసుస్టేషన్‌పై..


శ్రీచరణ కమ్యూనికేషన్స్ కార్యాలయంలో సీఎండీ శ్రీనివాస్ గుప్తా

ఆకట్టుకున్న కవి సమ్మేళనం


కవి సమ్మేళనంలో మాట్లాడుతున్న కె.ఆనందచారి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'లౌకిక భారతం, మతసామరస్యం' అనే అంశంపై జరిగిన కవి సమ్మేళనం ఆకట్టుకునేలా సాగింది. ఈ సందర్భంగా మంగళవారం తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందచారి మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం లభిస్తే వస్తాయనుకున్న స్వేచ్ఛ, భద్రత, ప్రజాస్వామ్యం, సమానత్వం తదితర అంశాలు ఎక్కడా నెరవేరలేదన్నారు. విద్య, వైద్యం ప్రజలకు అందని ద్రాక్షగా మారిందన్నారు. తెలంగాణ సాహితి నగర అధ్యక్షుడు నర్సింహ్మా, మోహనకృష్ణ, సలీమా, ప్రభాకరచారి, లక్ష్మి, శాంతారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవతోనే సంతృప్తి



కాచిగూడ: సామాజిక సేవలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు మీలా జయదేవ్ అన్నారు. ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం ఆయనను అంతర్జాతీయ వైశ్య సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీల శ్రీధర్ కలిసి అభినందించారు. మహిళలకు మీలా జయదేవ్ కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఎంత సంపాదించినా రాని ఆనందం పేదరికంలో మగ్గుతున్న వారికి చేయూతను అందించడంలో ఉంటుందన్నారు. ఆలంపల్లి రవికుమార్, రాజశేఖర్ గుప్తా, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా పాల్గొన్నారు.

ప్రముఖ కవి నిఖిలేశ్వర్‌ను కలిసిన ఎమ్మెల్సీ కవిత


నిఖిలేశ్వర్‌తో ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌లు

అంబర్‌పేట: ప్రముఖ కవి, అనువాదకుడు నిఖిలేశ్వర్ నివాసానికి ఎమ్మెల్సీ కవిత విచ్చేసి ఆయన రచనలు తెలుసుకుని కావాల్సిన పుస్తకాలను అడిగి తీసుకున్నారు. మంగళవారం బాగ్‌అంబర్‌పేట సీఈ కాలనీలోని ఆయన నివాసానికి వచ్చిన ఆమె పలు అంశాలపై చర్చించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బీసీ కమిషన్ సభ్యులు కిశోర్‌గౌడ్, మార్క్‌ఫెడ్ చైర్మన్ గంగారెడ్డి, బీఆర్‌ఎస్ అంబర్‌పేట ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మావతిరెడ్డి, పులి జగన్ తదితరులు కవితను కలిశారు.

కష్టపడి చదివేతేనే ఉజ్వల భవిష్యత్


విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కాలర్‌షిప్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

కాచిగూడ: విద్యార్థులు కష్టపడి చదివితే ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వైశ్య హాస్టల్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ గుడుగుంట్ల ధనుంజయ్ అన్నారు. మంగళవారం కాచిగూడలోని వైశ్యహాస్టల్‌లో విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కాలర్‌షిప్స్‌ను ఆయన పంపిణీ చేశారు. విద్యార్థులు చక్కగా చదువుకుని ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే విజయం వరిస్తుందన్నారు. పాఠ్యాంశాలను బట్టీపట్టడం సరికాదని, పాఠ్యాంశాల ప్రాధాన్యత ఆధారంగా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. విశ్వనాథం నాగేష్, రఘువీర్, ఉప్పల రాజేశ్వర్, ప్రసన్నకుమార్, జయప్రకాష్‌రామ్, కూర జయ రాములు గుప్తా, మ్యాడం దయాకర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న లక్ష్మణ్

సనత్‌నగర్: బల్కంపేట ఎల్లమ్మ–పోచమ్మ అమ్మవార్ల ను మంగళవారం రాజ్యసభ సభ్యుడు, బీజేపీ ఓబీసీ మో ర్చా జాతీయ అధ్యక్షుడు డాక్ట ర్ లక్ష్మణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. ఆయన వెంట శ్రీశైలంగౌడ్, అనిల్‌గౌడ్, చందుముదిరాజ్, పాలిమేర సంతోష్‌కుమార్ ఉన్నారు.

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుత అభివృద్ధి


మాట్లాడుతున్న పీవీ ప్రభాకర్‌రావు

నల్లకుంట: దేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తోందని మాజీ ప్రధాని పీవీ తనయుడు, పీవీ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పీవీ ప్రభాకర్ అన్నారు. కాలానికనుగుణంగా అందివచ్చిన అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటూ.. బ్రాహ్మణ యువత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని న్యూ నల్లకుంటలోని బ్రాహ్మణ విద్యార్థి వసతి గృహం హాల్‌లో హాస్టల్ ట్రస్ట్ సమావేశం జరిగింది. హాస్టల్ ట్రస్ట్ అధ్యక్షుడు మంత్రి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ప్రభాకర్‌రావు హాజరై మాట్లాడారు. దేశానికి 1947లో స్వాతంత్ర్యం లభించగా.. 1991లో ఆర్థిక స్వాతంత్ర్యం సాధించిన ఘనత మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావుకే దక్కుతుందన్నారు. దేశంలో అక్షరాస్యత 6 శాతం ఉండేదని, ప్రస్తుతం 80 శాతానికి చేరుకోవడం సంతోషదాయకమని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే భారత్ 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. ఈ సందర్భంగా ఏపీ ఎలక్ట్రిసిటీ బోర్డు విశ్రాంత చీఫ్ ఇంజినీర్ ఎ.హనుమంతరావు, విశ్రాంత ఏసీపీ డీవీ. శేషగిరిరావులను శాలువాలతో సన్మానించారు. ఆర్‌ఎస్‌కే. భూపాల్‌రావు, కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు కె.సురేశ్‌చందర్‌రావు, విద్యాసాగర్‌రావు, వేణుగోపాల్ రావు, ప్రకాష్‌రావు పాల్గొన్నారు.